మట్టిగోడ కూలి వృద్ధురాలి మృతి

కోటగిరి, ఆగస్టు 20: మండల కేంద్రంలోని వినాయక్‌నగర్‌కాలనీలో మంగళవారం ఇంటి మట్టి గోడకూలి బోర్లం సాయవ్వ(82) మృతి చెందినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. వృద్ధురాలు ఇంట్లో ఉండగా గోడ కూలి తలకు బలమైన గాయాలయ్యాయి. కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం బోధన్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. సంబంధీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

కోటగిరి, ఆగస్టు 20: మండల కేంద్రానికి చెందిన తోకల రాములు(40) చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఊపిరాడక మృతి చెందినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. గూండ్ల తోకల రాములు మంగళవారం గ్రామ సమీపంలోని దామర చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. చేపలు పట్టే సమయంలో వల కాలికి చుట్టుకొని ప్రమాదవశాత్తు చెరువులో పడ్డాడు. ఊపిరాడక మృతి చెందాడని ఎస్సై తెలిపారు. మృతుడి భార్య మల్కవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మద్యం తాగొద్దన్నందుకు ఒకరి ఆత్మహత్య

మోస్రా (చందూర్), ఆగస్టు 19: మద్యానికి బానిసై ఒకరు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు. మోస్రా మండల కేంద్రానికి చెందిన అంగీర్గ మహేశ్(40) కూలీ పనులు చేసుకుంటూ జీవించేవాడు. మద్యానికి బానిసై కూలీ డబ్బులు ఇంట్లో ఇచ్చేదికాదు. తాగడం తగ్గించాలని కుటుంబీకులు చెప్పగా..క్షణికావేశంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రచయిత ముత్యం మృతి

సుభాష్‌నగర్, ఆగస్టు 20: నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలానికి చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ కె ముత్యం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం ఉదయం మృతి చెందారని బాల సాహిత్య జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేశ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ముత్యం మృతి ఇందూరు సాహితీ లోకానికి తీరని లోటని కవి వీపీ చందన్‌రావు, నాళేశ్వరం శంకరం, గంగాప్రసాద్ తదితరులు పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT NIZAMABAD

O.S. NO. 44 OF 2023

Between:
Sri Seeram Ganga Reddy ....Plaintiff.
And
Smt.Koripally Padma and others ...Defendants

To
Sri D.Limbadri S/o. Eshwaraiah, aged about 43 Years, Occ:Private Service, R/o.H.No. 10-6-4/72, Quilla Road, Nizamabad. Pincode-503001. (Defendant No.18).

The plaintiff filed suit for Partition and Separate Possession by metes and bounds and also for Declaration of Regd. Sale deeds as null and void summons sent on your address are returned unserved. Whereas the suit is posted for your appearance on 02.09.2024 at 10.30 am. You are called upon hereby to appear in person or through an Advocate before the Hon'ble Court.Failure of which suit will be heard and decided exparte.

(By Order of the Hon'ble Court)
Sd/- A.SANGAMESWARA RAO, Advocate
5-7-74,Khaleelwadi, Nizamabad
Cell: 9248010333

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT NIZAMABAD

O.S. NO. 44 OF 2023

Between:
Sri Seeram Ganga Reddy ....Plaintiff.
And
Smt.Koripally Padma and others ...Defendants

To
Smt.Lety Sharmila W/o. Lety Sreenivasa Reddy, aged about 50 years, Occ:House wife, R/o.H.No.1-2-16/2, Shastrinagar, Armoor, District Nizamabad (Defendant No.39)

The Plaintiff filed suit for Partition and Separate Possession by metes and bounds and also for Declaration of Regd. Sale Deeds as null and void summons sent on your address are returned unserved. Whereas the suit is posted for your appearance on 02.09.2024 at 10.30 am. You are called upon hereby to appear in person or through an advocate before the Hon'ble Court. Failure of which suit will be heard and decided exparte.

(By Order of the Hon'ble Court)
Sd/- A.SANGAMESWARA RAO, Advocate
5-7-74,Khaleelwadi, Nizamabad
Cell: 9248010333

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రైతులకు మద్దతుగా ఆందోళనలు

కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భీమగల్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల వెల్లడి

మోర్తాడ్/భీమగల్/బాలొండ/వేల్పూర్, ఆగస్టు20: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినట్లుగా రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయకపోతే మూడునాలుగు రోజుల్లో రైతుల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆపార్టీ రాష్ట్రనాయకుడు బద్దం చిన్నారెడ్డి అన్నారు. కమ్మర్‌పల్లిలోని పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈనెల 15 వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి వివిధ కారణాలు చూపుతూ చాలామంది రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు.ఇప్పటికైనా రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. సమావేశంలో మాజీసర్పంచ్ గడ్డంస్వామి, మాజీ ఎంపీటీసీ సుధాకర్, నాయకులు అశోక్, బద్దం రాజేశ్వర్, సంత రాజేశ్వర్, సుమన్, గంగారెడ్డి, రఘు, సుభాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య, మాజీ జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యుడు సునీల్‌రెడ్డికి రానున్న రోజుల్లో రైతులే బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రారంభించిన వేముగంటి ప్రాజెక్టును బీఆర్ఎస్ సర్కారు ఏర్పడిన తర్వాత మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పూర్తి చేయించారని మాజీ జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి అన్నారు. సమావేశంలో నాయకులు నర్సయ్య, రాములు, నవీన్, లింబాద్రి, శ్రీకాంత్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి మాట్లాడారు. రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేయకపోతే కాంగ్రెస్ నాయకుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాగర్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు లింగాగౌడ్, నాగులపల్లి రాజేశ్వర్, పెండేల శ్రీకాంత్, పెద్ద బాల రాజేశ్వర్, కన్న పోశెట్టి, చిన్న బాల రాజేశ్వర్, మజారుద్దీన్, రాంరాజ్‌గౌడ్, ఈపీ.నారాయణ, ఎంఏ.షాహీద్, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. నాయకులు సామ వెంకట్‌రెడ్డి, జోషి ఉమాశంకర్, టి.సాయన్న, నవీన్, గంగాధర్, ముత్తెన్న, గంగాధర్, ఎన్.గంగాధర్ పాల్గొన్నారు.

వేల్పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి రైతులకు రుణమాఫీ జరిగిందని అనడంలో అర్థం లేదన్నారు. సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ నాగధర్, రేగుల రాములు, మిట్టపల్లి మహిపాల్, నీరడి భాగ్య, దోల్ల రాజేశ్వర్, ఏలేటి చిన్నారెడ్డి పాల్గొన్నారు.

వేల్పూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

బాల్కొండలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

జిల్లాస్థాయి ఫుట్‌బాల్ విజేతలుగా విజయ్ విద్యార్థినులు

ఖలీల్‌వాడి, ఆగస్టు 20 : జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 19 వరకు 10వ సీనియర్ ఉమెన్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్-2024 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నిజామాబాద్ జట్టు తరపున విజయ్ హైస్కూల్ విద్యార్థినులు సీహెచ్.జాహ్నవి యాదవ్, జె.మధుశ్రీ, సీహెచ్.హరిణియాదవ్ పాల్గొని మొదటి బహుమతిని సాధించారు. మొదటి బహుమతిని కైవసం చేసుకున్న విద్యార్థినులను స్కూల్ యాజమాన్యం మంగళవారం అభినందించింది.

రైతు రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

బోధన్, ఆగస్టు 20: రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బోధన్ జేఏసీ కన్వీనర్ పోతాడి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్నారు. ఐటీ విషయంలో స్పష్టత ఇవ్వాలని అన్నారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు జి.శివరాజు, మహేందర్ రెడ్డి ఉన్నారు.

సంతాపం..

శక్కర్‌నగర్, ఆగష్టు 20: ఇటీవల కోల్‌కత్తాలో లైంగికదాడి, హత్యకు గురైన జూనియర్ డాక్టర్‌కు బోధన్ పట్టణం శక్కర్‌నగర్ ప్రభుత్వ మధుమలంచ పాఠశాలలో విద్యార్థులు నివాళులర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు అర్చన, ఉపాధ్యాయులు సింధు, లావణ్య, ఝాన్సీ, సంధ్య, ట్రైనీ టీచర్లు సంధ్యారాణి, ప్రియాంక, శృతిశ్రీ, థామస్ డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌కుమార్ రోడే పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవీపేట, ఆగస్టు 20: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బాల్‌కోటి రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి మూడు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాడు. దొంగలు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోని బిరువాలో ఉన్న రూ. 30 వేల నగదు, రెండు తులాల బంగారు, వెండి పాత్రలు ఎత్తుకెళ్లారు. మొత్తం కలిపి రూ. 2 లక్షల వరకు చోరీ జరిగింది. మంగళవారం పోలీస్‌స్టేషన్లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కాగా ఈ విషయమై తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందలేదని ఏఎస్సై గఫర్ పేర్కొన్నారు.

ప్రజలను నిండాముంచిన కాంగ్రెస్ పార్టీ

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

వినాయక్‌నగర్, ఆగస్టు 20: తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా అన్నారు. మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు, ఐదు డిక్లరేషన్లు,420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చాక అమలుచేయకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. రైతు రాజ్యం అంటూనే రైతులను పట్టించుకోవడంలేదన్నారు.వరంగల్ భద్రకాళి అమ్మవారు సాక్షిగా ఆ పార్టీ అధినేత రాహుల్ ఇచ్చిన హామీలకు విలువేలేదన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలని

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు20: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చాలని కోరుతూ ఏఐకేఎస్ నాయకుడు వెంకటేశ్ మంగళవారం మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

మోర్తాడ్, ఆగస్టు20: జూనియర్ వైద్యురాలిపై లైంగికదాడి చేసి హత్య చేసిన దుండగునలు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళాసంఘం, సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో దుండగుల దిష్టిబొమ్మను మంగళవారం కమ్మర్‌పల్లిలో దహనం చేశారు. కేంద్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు ఈవిషయంలో మొద్దు నిద్రమాని నిందితులను శిక్షించే విధంగా చూడాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్తెక్క, సారా సురేశ్, అశోక్, కిషన్, రమేశ్, రాజేశ్వర్, బాలయ్య, రాధ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి బంద్‌కు సహకరించాలి

శక్కర్‌నగర్, ఆగస్టు 20:ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు నిరసనగా బుధవారం నిర్వహించనున్న బంద్‌కు బోధన్ పట్టణ వ్యాపారులు, వర్తకులలు సహకరించాలని మాల మహానాడు నాయకులు కోరారు. మంగళవారం బోధన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవికుమార్ మాట్లాడారు. జాతీయ బహుజన సంఘాల, బహుజన సమాజ్ పార్టీ పిలుపులో భాగంగా ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సమావేశంలో నీరడి రవికుమార్‌తో పాటు నాయకులు స్వామి, పల్లాటి యాదగిరి, నీరడి ఈశ్వర్, దాసరి శ్యాం, ఇందూర్ సాయిలు, విద్యాసాగర్, సునీల్ పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలి

ఆర్మూర్‌టౌన్,ఆగస్టు20: పట్టణంలోని ప్రెస్ భవన్‌లో మాల మహానాడు సభ్యుడు ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. బుధవారం నిర్వహించనున్న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. మాల మహానాడు, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

మదన్‌పల్లి విద్యార్థులకు బంగారు పతకాలు

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మాక్లూర్, ఆగస్టు 20: జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ జిల్లా స్థాయి యోగా పోటీల్లో జడ్పీహెచ్ఎస్ మదన్‌పల్లి విద్యార్థులు ప్రతిభ చూపారు. వారిని హెచ్ఎం మంజుల, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఇందిరా, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

ఇటీవల నిర్వహించిన 'నీట్'లో పాసై సీటు సాధించిన పోలీస్‌సిబ్బంది పిల్లలు లాస్య, స్నేహాల్, మౌన, కావేరిని సీపీ కల్మేశ్వర్ మంగళవారం అభినందించి సన్మానించారు. ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి, ఇస్రోలో ఇంటర్వ్యూకు ఎంపికైన కావేరిని పలువురు అభినందించారు.
– వినాయక్‌నగర్, ఆగస్టు 20

ఇబ్బందులు కలుగకుండా చూడాలి

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, నగర కమిషనర్

కంఠేశ్వర్, ఆగస్టు 20: నగరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణతోపాటు నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్ మంగళవారం పర్యటించారు. స్థానిక దేవి థియేటర్ సమీపంలో ఉన్న శ్మశాన వాటికను సందర్శించారు. దహన సంస్కారాలకు వచ్చేవారికి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బైపాస్‌రోడ్డు సమీపంలో ఒక లేఅవుట్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. కమిషనర్ వెంట టౌన్ ప్లానింగ్ అధికారిణి అనూప, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ నర్సయ్య తదితరులు ఉన్నారు.

రేపు నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ధర్నాలు

నందిపేట్, ఆగస్టు 20: ఆంక్షలు లేకుండా రైతులకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అన్ని మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతన్నలకు ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేసే వరకూ పోరాటం ఆగదని పేర్కొన్నారు.

అర్సపల్లి సబ్ స్టేషన్‌లో 'సమస్యల పరిష్కార వేదిక'

ఖలీల్‌వాడి, ఆగస్టు 20 : జిల్లా కేంద్రంలోని అర్సపల్లి సబ్‌స్టేషన్ (డి-6 టౌన్ 1 సబ్‌డివిజన్ పరిధి)లో మంగళవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా.. సతీశ్‌నగర్ వినియోగదారుడు షిఫ్టింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ చైర్మన్ రామకృష్ణ, సభ్యులు, కిషన్, రాజాగౌడ్, విద్యుత్ అధికారులు శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజశేఖర్, వీరేశం, రవి కిశోర్, నగేశ్, రమణ, పండరీనాథ్ పాల్గొన్నారు.

రాఖీలు కట్టిన ఐద్వా ప్రతినిధులు

ఖలీల్‌వాడి, ఆగస్టు 20 : కోల్‌కతా ఘటన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా ప్రభుత్వ దవాఖాన ఎదుట జూనియర్ డాక్టర్లు చేస్తున్న నిరసన కొనసాగుతున్నది. ఇందులో భాగంగా నిరసన చేస్తున్న జూనియర్ డాక్టర్లకు, వారికి రక్షణ కల్పిస్తున్న పోలీసు సిబ్బందికి ఐద్వా ఆధ్వర్యంలో రాఖీలు కట్టారు. స్వయంగా తయారుచేసిన రాఖీలపై సేవ్ ద సేవియర్, సేవ్ ద ఉమెన్, సేవ్ ద చిల్డ్రన్స్ అని రాసి డాక్టర్లు, పోలీసు సిబ్బందికి కట్టినట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అనిత, కె.లావణ్య పాల్గొన్నారు.

'ఎల్ఆర్ఎస్'పై సమావేశాలు..

ధర్పల్లి/డిచ్‌పల్లి, ఆగస్టు 20 : గతంలో ఎల్ఆర్ఎస్ కింద దరకాస్తులపై విచారణ చేపట్టాలని ధర్పల్లిఎంపీడీవో బాలకృష్ణ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలంలో 600 మంది ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తులు చేసుకున్నారని, పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఏపీవో వినోద, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలం నడ్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్‌పై సమీక్షించారు. పంచాయతీ కార్యదర్శులు నిట్ట కిషన్‌రావు, రమేశ్, జయశ్రీ పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలి

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు20: పట్టణంలోని ఏరియా దవాఖానలో నీటి సమస్య ఉందని దవాఖాన సూపరింటెండెంట్ రవి కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజులుగా దవాఖానలో నీటి సమస్య ఉందని చెప్పారు. బోరును ఫ్రెషింగ్ చేయించినప్పటికీ మళ్లీ సమస్య వచ్చిందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

గోదావరి వద్ద ఇద్దరు పిల్లలతో వివాహిత ఆత్మహత్యాయత్నం

నవీపేట,ఆగస్టు 20: కుటుంబ కలహాల కారణంగా ఓ వివాహిత తన ఇద్దరు పిల్లలతోకలిసి గోదావరి నది వద్ద మంగళవారం ఆత్మహత్యకు యత్నించగా..యంచ గ్రామానికి చెందిన యువకులు అడ్డుకున్నట్లు మాజీ సర్పంచ్ లహరి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన స్వాతి ఇటీవల తన భర్తతో ఘర్షణ పడి..ఇద్దరు పిల్లలతో బాసర గోదావరి నది వద్దకు వచ్చింది. ఆత్మహత్యకు పాల్పడుతుండగా అదే సమయంలో బాసర వైపు వెళ్తున్న గొల్ల రాజు, భూంరాజు,ప్రశాంత్ అనే యువకులు అడ్డుకొని ఆమెను బాసర పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పారు.

రాళ్ల దాడికి పాల్పడిన నలుగురి రిమాండ్

సిరికొండ,ఆగస్టు 20: మండలం రావుట్ల జంగిలోడి తండా అటవీ ప్రాంతంలో సాగు చేస్తున్న పంటలను అటవీశాఖ అధికారులు సోమవారం జేసీబీ సాయంతో ధ్వంసం చేస్తుండగా తండాకు చెందిన కొందరు రైతులు అడ్డుకొని రాళ్లతో దాడికి దిగారు. దాడికి పాల్పడిన భుక్యా రాము, గుగులోత్ రమేశ్, గుగులోత్ అర్జున్, గుగులోత్ రంగాను రిమాండ్‌కు తరలించినట్లు రావుట్ల సెక్షన్ అధికారి వసంత్ మంగళవారం తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు

ధర్నా పోస్టర్ల ఆవిష్కరణ

నందిపేట్/నవీపేట, ఆగస్టు 20: రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా నాయకుడు గంగాధర్ కోరారు. నందిపేట్‌లో మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు.నాయకులు రాజలింగం, అనంత్‌రావు, జువ్వన్న, దేవన్న పాల్గొన్నారు. నవాపేటలో ధర్నా పోస్టర్లను సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ సభ్యులు నరేందర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

24న చలో ఆర్మూర్

ఆర్మూర్‌టౌన్, ఆగస్ట్20: రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో ఈనెల 24న నిర్వహించే చలో ఆర్మూర్ కార్యక్రమానికి ప్రతి రైతు కుటుంబం నుంచి భార్యాభర్త హాజరుకావాలని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 10 గంటలకు మామిడిపల్లిలోని శ్రీ సాయి గార్డెన్స్‌లో రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

రేపు ప్రమాణ స్వీకారం..

బోధన్, ఆగస్టు 20: బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించనున్నారు. బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. ముఖ్య అతిథిగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరవుతారని అధికారులు తెలిపారు.

ఉపాధ్యాయులను నియమించాలి

బోధన్ రూరల్, ఆగస్టు 20:సాలూర మండలంలోని హున్సా ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం డీఈవో దుర్గా ప్రసాద్‌కు జిల్లా కేంద్రంలో వినతి పత్రం అందజేశారు. స్పందించిన డీఈవో ముగ్గురు ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపుతామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

వసతి గృహం తనిఖీ

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు20:స్థానిక శాస్త్రి నగర్ ఎస్సీ బాలికల వసతి గృహాన్ని మంగళవారం ఏఎస్‌డబ్ల్యూవో రాజగంగారాం తనిఖీ చేశారు. విద్యార్థులకు వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ సుమలతకు సూచించారు.

రుణమాఫీ కాని రైతుల నుంచి

దరఖాస్తుల స్వీకరణ..

నవీపేట/రెంజల్/డిచ్‌పల్లి/కోటగిరి/సిరికొండ, ఆగస్టు 20: రుణా మాఫీ కాని రైతుల నుంచి నవీపేటలో ఏవో నవీన్‌కుమార్ దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని జన్నేపల్లి, నాళేశ్వర్, నాగేపూర్, యంచ, నవీపేట రైతు వేదికల్లో ఏఈవోలు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఏవో చెప్పారు. రెంజల్ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్‌లో రుణ మాఫీ రాని రైతులు పెద్దసంఖ్యలో వచ్చి దరఖాస్తు చేరుకున్నారు. రైతుల నుంచి 86 ఫిర్యాదులు అందాయని నోడల్‌అధికారి, ఏవో లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. నడ్పల్లి రైతువేదికలో దరఖాస్తులను వ్యవసాధికారులు స్వీకరించారు. కోటగిరి వ్యవసాయ కార్యాలయంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఏవో శ్రీనివాసరావు తెలిపారు. సిరికొండలో రైతులు తమ దరఖాస్తులను వ్యవసాయాధికారులకు అందజేశారు.

మద్యం మత్తులో గొడవ.. ఒకరికి గాయాలు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు20: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ చౌరస్తా వద్ద మద్యం